31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

శుక్రవారం 12 జూన్ 2026 పేజీలు : 8

## జిల్లా వ్యాప్తంగా స్క్రాప్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 11 :** జిల్లాలో నేరాల నియంత్రణ, చోరీ సొత్తు కొనుగోలు మరియు విక్రయాలను అరికట్టేడమే లక్ష్యంతో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని స్క్రాప్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈతనిఖీల్లో భాగంగా స్క్రాప్ దుకాణాల యజమా నులు కొనుగోలు చేస్తున్న వస్తువులకు సంబంధించిన రికార్డులు, బిల్లులు, కొను గోలుదారుల వివరాలను పరిశీలించి , అనుమానాస్పదంగా కనిపించే వస్తువు లు, చోరీ సొత్తు కొనుగోలు చేయవద్దని, ప్రతి వస్తువుకు సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేయాలని -2లో

# నేడు జమ్మికుంటకు 'ట్రబుల్ షూటర్'

### భారీ స్వాగతానికి ఏర్పాట్లు
### గులాబీ శ్రేణులను అలర్ట్ చేసిన
### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 11 :** నేడు (శుక్రవారం) ట్రబుల్ షూటర్, బి ఆర్ ఎస్ శాసనసభాపక్ష ఉప నేత, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జమ్మికుంటకు రానున్నారు. ఎం పి ఆర్ గార్డెన్లో ఉదయం 10 గంటలకు జరిగే బిఆర్ఎస్ నియోజకవర్గస్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో హరీష్ రావు ప్రసంగించనున్నారు. పార్టీ సభ్యత్వంతో పాటు పార్టీ భవిష్యత్తులో నిర్వహించబోయే కార్యక్రమాలపై కార్యకర్తలతో చర్చించడంతోపాటు వారికి దిశా నిర్దేశం చేయనున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ల సమయం పూర్తయిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికలకు మరో రెండున్నర ఏళ్ల సమయం మాత్రమే ఉంది. ఇప్పటికే ప్రధాన ప్రతిపక్షమైన బి ఆర్ ఎస్ అధికార కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను సోషల్ మీడియాతో పాటు సమావేశాలు నిర్వహిస్తూ పెద్ద ఎత్తున ఎత్తిచూపుతోంది. మరో రెండేళ్ల సమయం మాత్రమే అసెంబ్లీ ఎన్నికలకు ఉన్నందున పార్టీ కార్యక్రమాలను స్పీడ్ అప్ చేయాలని ఆ పార్టీ భావిస్తోంది. ఈ ఏడాది గులాబీ బస్ కెసిఆర్ బస్సు యాత్ర తో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాదయాత్ర కూడా ఉంటుందనే ప్రచారం ఉంది. మొదట పార్టీ సభ్యత్వం పై దృష్టిపెట్టాలని భావిస్తున్నారు.

**హుజురాబాద్‌లో పరిస్థితి ఏమిటో?**

హుజురాబాద్ ఎమ్మెల్యేగా పాడి కౌశిక్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన కెసిఆర్ తో పాటు కేటీఆర్ హరీష్ రావులకు నమ్మిన బంటుగా ఉన్నారు. అయితే గత కొద్ది కాలంగా కౌశిక్ రెడ్డి ఏది మాట్లాడినా వివాదం అవుతోంది. ముఖ్యంగా వీణవంక మండల కేంద్రాల్లో సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా చోటు చేసుకున్న సంఘటనతో పాటు.. కరీంనగర్లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి బండి సంజయ్ ని విమర్శించిన అనంతరం కౌశిక్ రెడ్డి పై దాడి జరగడం సంచలనం రేపింది. అయితే ఆ సంఘటన అనంతరం కౌశిక్ రెడ్డి వ్యూహాత్మకంగా తన దూకుడు తగ్గించారు. ప్రస్తుతం నియోజకవర్గంలోనే ప్రతినిత్యం పర్యటిస్తున్నారు. వివాదాలకు దూరంగా ఉంటున్నారు. జమ్మికుంట వేదికగా జరగనున్న గులాబీ కార్యకర్తల సమావేశంలో హరీష్ రావు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయడంతో పాటు కౌశిక్ రెడ్డి విషయాన్ని కూడా ప్రత్యేకంగా ప్రస్తావించనున్నారు. మాజీ మంత్రి హరీష్ రావుకు హుజురాబాద్ నియోజకవర్గం పై సంపూర్ణ అవగాహన ఉంది. 2021 ఉప ఎన్నికలో ఆయన ఇక్కడ ప్రచారం నిర్వహించారు. కౌశిక్ రెడ్డి ప్రజాభిమానంతో 2023 -2లో

### అందుబాటులో ఉండి
# వైద్యం అందించాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్
### సిరిసిల్ల సుందరయ్య నగర్ అర్బన్ పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ



**చురకలు ప్రతినిధి సిరిసిల్ల, జూన్ 11 :** వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల సుందరయ్య నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్ సీ)లో జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఓపీ, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఏ ఎన్ సీ నమోదు, ఎన్ సీడీ స్క్రీనింగ్ టెస్టులపై ఆరా తీశారు. వ్యాక్సిన్ గది, మందులు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, ప్రభుత్వ వైద్యశాలల్లోనే ప్రసవాలు, చికిత్స పొందేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని పేర్కొన్నారు. సబ్ సెంటర్ లలో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎన్ సీడీ స్క్రీనింగ్ టెస్టులు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సిబ్బందిని ఆదేశించారు.

### ఎస్ఐఆర్ పేరుతో
# ఓట్ల తొలగింపునకు బిజెపి కుట్ర

### పెద్దపల్లి ఎంపీ
### గడ్డం వంశీకృష్ణ



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 11:** బిజెపి పార్టీ ఎస్ ఐ ఆర్ పేరు తో ఓటర్ల తొలగింపు కుట్ర చేస్తుందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆరోపిం చారు. గురువారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల ఆర్పి గార్డెన్స్‌లో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేకమైన సమావేశంలో మాట్లాడారు. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా బూత్ స్థాయి సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ ఎస్ ఐ ఆర్ పేరుతో ఒక ముసుగు వేసుకొని ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే కుట్ర చేస్తుందన్నారు. ఎవరు గెలిచే అవకాశాలు ఉంటే వారిని ఓడించేందుకు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న ఓటర్లను జాబితా నుండి తొలగించేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. ఓటు చోరీ నినాదంతో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటులో నిరసనలు చేపట్టిందని గుర్తు చేశారు. రాజ్యసభ ఎన్నికలలో మీనాక్షి నటరాజన్ నామినేషన్ ను రద్దు చేయడం రాజ్యాంగ స్ఫూర్తి కి విరుద్ధమన్నారు. బిజెపి నాయకుడు పట్నాకర్ నామినేషన్ పత్రాలు తప్పులున్నప్పటికీ అదనంగా 24 గంటల దగ్గర ఇవ్వడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. ఇటువంటి చర్యలను ప్రజలు తిప్పి కొట్టాలని సూచించారు. ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితాలో మార్పులు చేసి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని చెప్పారు. బిజెపి పార్టీ దేశవ్యాప్తంగా ప్రతి -2లో

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 11 :** ఈ రబీ సీజన్ లో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా,రికార్డు స్థాయి లో ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోళ్లను పూర్తి చేసిందని ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసన సభ్యులు చింత కుంట విజయరమణారావు వెల్లడించా రు. జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందనడా నికి ఈ కొనుగోళ్లే నిదర్శనమన్నారు. ఈ రబీ సీజన్ లో జిల్లా వ్యాప్తంగా మొత్తం 334 కొనుగోలు కేంద్రాల ద్వారా రికార్డు స్థాయిలో 429921.మెట్రిక్ టన్ల వరి ధాన్యాన్ని విజయవంతంగా సేకరించా మని, ఇందుకు గాను రైతులకు దాదాపు 1,018 కోట్ల 62 లక్షల రూపాయలను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి ఎలాం టి ఆలస్యం లేకుండా చెల్లించామని స్పష్టం చేశారు.గత ఏడాదితో పోలిస్తే ఈసారి పెద్దపల్లి జిల్లాలో సుమారు 29వేల మెట్రిక్ టన్ల ధాన్యం అదనంగా సేకరించినట్లు వివరించిన ఆయన, పెద్దపల్లి నియోజకవర్గం లో మొక్కజొన్నలు 5800 రైతుల దగ్గర నుండి 26443 మెట్రిక్ టన్లమొక్కజొన్నను మార్కెట్ యార్డుల ద్వారా సుమారు కూడా కొనుగోలు చేశామని తెలిపారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసినా, రంగు మారినా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుని, రైతుల వద్ద చివరి గింజ వరకు కొనుగోలు చేసిందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో రైతులు పండించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ ఉంచేందుకు పెద్దపల్లి నియోజకవర్గంలో 1.70 లక్షల మెట్రిక్ టన్ల సామర్థ్యం గల గోదాముల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని ఎమ్మెల్యే విజయరమణారావు -2లో

## రాజారాంపల్లిలో డాగ్ స్క్వాడ్ తనిఖీలు

**-మాదక ద్రవ్యాలు విక్రయిస్తే కఠిన చర్యలు. ఎస్ ఐ ఉదయ్ కుమార్**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 11 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లిలో గురువారం జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీఐ రాంనర్సింహారెడ్డి పర్యవేక్షణలో వెల్గటూర్ ఎస్ ఐ ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనలో బాగంగా కిరాణా,టీ స్టాళ్ళు,పాన్ షాపులు,బస్టాండుతో పాటు అనుమానాస్పద ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు.గంజాయి వంటి మాదక ద్రవ్యాలుయువతభవిష్యత్తును నాశనం చేస్తాయని,ఆరోగ్యంతో పాటు కుటుంబ సామాజిక జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని అలాంటి నిషేధిత పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా గంజాయి విక్రయాలు లేదా వినియోగం నిర్వహిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని మాదక ద్రవ్యాలు విక్రయించినా వినియోగించినా చట్టరీత్యా కఠినచర్యలుంటాయని జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేకనిఘా కొనసాగుతుందని,ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగు తాయని ఎస్ ఐ ఉదయ్ కుమార్ తెలిపారు.

## ఈనెల 30 తారీఖులోపు
## ఈ కె వైసి ప్రతి ఒక్కరు చేయించుకోవాలి

**-గ్యాస్ ఏజెన్సీల జిల్లా అధ్యక్షుడు గట్టు రాజయ్య**

**చురకలు ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట జూన్ 11 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గ్యాస్ వినియోగదారులు ప్రతి ఒక్కరు ఈకేవైసీ తప్పకుండా చేసుకోవాలని జిల్లా గ్యాస్ ఏజెన్సీల అధ్యక్షులు గట్టు రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తుతున్న సబ్సిడీ ప్రతి ఒక్కరు పొందాలంటే తప్పకుండా మీ మీ స్థానిక గ్యాస్ ఏజెన్సీ ఆఫీసులలో ఈ కేవైసీ చేసుకోవాలని ఆయన సూచించారు.

## దాహార్తి తీర్చడమే ప్రథమ ధ్యేయం

**చురకలు ప్రతినిధి, కమాన్‌పూర్ జూన్ 11 :** ప్రజల దాహార్తి తీర్చడమే తమ ప్రథమ కర్తవ్యమని గుండారం సర్పంచ్ జంగిలిపోచాలు అన్నారు. గురువారం మండలంలోని గుండారం రిజర్వాయర్కు వెళ్లే రహదారి లోని హనుమాన్ దేవాలయం వద్ద గల చేతి పంపును సర్పంచ్ జంగిలిపోచాల ఆధ్వర్యంలో



మరమ్మతులు చేశారు. కాగా ఈ బోర్ నుండి గుండారం ప్రజలు త్రాగునీటికి వాడుకుంటారు. దీంతో అవస్థలు పడ్డ గ్రామస్తులు సర్పంచ్ జంగిలిపోచాలకు తెలుపగా వెంటనే స్పందించి ఈ చేతి పంపును మరమ్మతులు చేయించారు. మరమ్మతులు చేయించిన సర్పంచ్కు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కారోబార్ రాచకొండ భీమరాజు ఉన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే.


**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 11 :** కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ టిఆర్ఎస్ నాయకుడు ప్రస్తుత




సర్పంచ్ పోల్ దాసరి వనిత భర్త సాయి కుమార్ పుట్టినరోజు వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పాల్గొన్నారు. జూలపల్లి గ్రామంలో పుట్ట మధు హాజరయ్యారు దీంతో పుట్ట మధును జూలపల్లి సర్పంచ్ పోల్దాసరి వనిత సాయికుమార్లు ఘనంగా సన్మానించారు. అనంతరం సాయి కుమార్ తో కేక్ కట్ చేయించి కేక్ తినిపించారు. వేడుకల్లో సాయికుమార్ కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు టిఆర్ఎస్ నాయకులు మండల అధ్యక్షుడు తాటికొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ రెండవ సంవత్సరంలో 100% ఉత్తీర్ణత

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 11 :** కమాన్ పూర్ మండలంలోని గుండారం ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరంలో 100% ఉత్తీర్ణత సాధించారు. గురువారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో రెండవ సంవత్సరం 79 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 79 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై కళాశాలకు పేరు తెచ్చారు. అలాగే మొదటి సంవత్సరం 115 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా ఇందులో 106 మంది ఉత్తీర్ణులై 92 శాతం సాధించారు. ఇందులో ఇంటర్ రెండవ సంవత్సరం లో టాప్ లో నక్క




సాయిరాజ్ ఎంపీసీ 934, రచన ఫ్లోరెన్స్ బైపిసి 909, చాట్ల శ్రీనిధి సి ఈ సి 901, ఇంటర్ ప్రథమ



సంవత్సరంలో రంగం త్రివేణి ఎంపీసీ 452, బి తరుణి లాస్య బైపిసి 425, నల్లవెల్లి ఆనంది సీఈసీ 420, అరూబ అష్రఫీ 372. మార్కులు సాధించారు.

ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇది కళాశాల అధ్యాపక బృందం విజయమని ఆయన పేర్కొన్నారు.కళాశాల లోని ప్రతి అధ్యాపకులు డాక్టర్ జాలిగం రమేష్, హేమచందర్, తిక్క రమేష్, రూప రాణి, వసీమా, బాబురావు, సంజీవ్, మధు, చిరంజీవి, శశికళ, వినోద, వంశీ తదితరులు అధ్యాపకులు పట్టుదలతో విద్యార్థులకు విద్యను బోధించి ఉత్తీర్ణత శాతం పెంచడంలో కీలక బాధ్యత వహించాలని ప్రిన్సిపాల్ సుధాకర్ పేర్కొన్నారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

**మొదటి పేజీ తరువాయి...**తెలిపారు. ఇందులో భాగంగా ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో గిడ్డంగుల సంస్థ ద్వారా 20వేల మెట్రిక్ టన్ల సామర్థ్యంతో గోదాము పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని,సింగిల్ విండో ఆధ్వర్యంలో మరో 14వేల మెట్రిక్ టన్ల గోదాముకు భూమి కేటాయించామని చెప్పారు. రాబోయే రోజుల్లో ఓదెల మండలంలో 20వేల మెట్రిక్ టన్ను, శ్రీరాంపూర్‌లో 2వేల మెట్రిక్ టన్ను,పెద్దపల్లి మండలంలో 2వేల మెట్రిక్ టన్ల సామర్థ్యం గల గోదాముల నిర్మాణానికి టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.ఎటువంటి ప్రకృతి విపత్తులు వచ్చినా రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యాన్ని భద్రపరుచుకోవడానికి ఈ గోదాములు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఇదే సమయంలో విపక్షాల తీరుపై ప్రభుత్వ విప్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.బీఆర్ఎస్,బీజేపీలు ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తూ రైతులను రెచ్చగొడుతున్నాయని మండిపడ్డారు. పెద్దపల్లి నియోజకవర్గానికి కాళేశ్వరం ప్రాజెక్టు నీటి వల్ల పంటలు పండలేదని,గతంలో జవహర్ లాల్ నెహ్రూ,ఇందిరా గాంధీ ల కాలంలో ప్రారంభమైన ఎస్ఆర్ఎస్పీ కెనాల్ నీటి ద్వారానే ఇక్కడి రైతులకు సాగునీరు అందిందని స్పష్టం చేస్తూ,కాళేశ్వరం ద్వారా ఏ ఊరికి నీళ్లొచ్చాయో సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం మేడిగడ్డ,అన్నారం బ్యారేజీల నిర్మాణంలో తీవ్ర లోపాలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని, అందుకే బ్యారేజీలు కుంగిపోయాయని ఆరోపించారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికల ఆధారంగా శాస్త్రీయంగా మేడిగడ్డ బ్యారేజ్ రిపేర్ పనులను చేపడుతోందని వివరించారు.ప్రాజెక్టులపై అవగాహనతో మాట్లాడాలని,సలహాలు ఇచ్చేందుకు మాజీ సీఎం కేసీఆర్ ని అసెంబ్లీకి రావాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఆహ్వానించినా ప్రతిపక్షాలు ముందుకు రావడం లేదని విమర్శించారు.జిల్లాలో ధాన్యం,మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను ఇంత పకడ్బందీగా విజయవంతం చేసినందుకు జిల్లా కలెక్టర్ కు,ఐకేపీ మహిళా సంఘాల ప్రతినిధులకు మరియు వివిధ శాఖల అధికారులకు ప్రభుత్వ విప్ విజయరమణారావు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూర మల్లారెడ్డి,మాజీ జెడ్పిటిసి సారయ్య గౌడ్,సమా రాజేశ్వర్ రెడ్డి, రాండి తిరుపతి రెడ్డి, కొమ్మ పోచాలు, శ్రీగిరి శ్రీనివాస్, అరె సంతోష్,మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,నియోజకవర్గంలోని వివిధ గ్రామాల సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ కౌన్సిలర్లు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా స్క్రాప్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు

**మొదటి పేజీ తరువాయి....** సూచించారు.తనిఖీల్లో భాగంగా ఇప్పటి వరకు తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ద్విచక్ర వాహనం, సర్వీస్ వైర్ కట్టలు, గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 10 మోటార్లు, 03 కాపర్ వైర్ బెండలు దొరుకగా, విటికి సంబంధించి సరైన ఆధారాలు,పత్రాలు సమర్పించలేకపోవడంతో వాటిని స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టారు.అనంతరం సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...స్క్రాప్ దుకాణాల నిర్వాహకులు తప్పనిసరిగా కొనుగోలు, విక్రయాల రిజిస్టర్ నిర్వహించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువుల గురించి వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు కూడా చోరీ సొత్తు కొనుగోలు, విక్రయాలకు పాల్పడకుండా పోలీసులకు సహకరించాలని కోరారు.

## నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతం చేయాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 11.** జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ కోరారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ పెద్దపల్లి ఆధ్వర్యంలో గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వైద్యాధికారుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాపై ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతం చేయాలని కోరినారు.

## నేడు జమ్మికుంటకు 'ట్రబుల్ షూటర్'

**మొదటి పేజీ తరువాయి...** ఎన్నికల్లో గెలుపొందారని.. ఆయన ప్రభుత్వాన్ని తరచుగా విమర్శిస్తున్నందునే కక్షగట్టి ఆయనపై దాడులు చేస్తున్నారని హరీష్ రావు చెప్పే అవకాశం ఉంది. మళ్లీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని, అలాగే ఇక్కడ కౌశిక్ రెడ్డిని ఎదుర్కొనే సత్తా ఉన్న నాయకుడు లేదని మళ్లీ కౌశిక్ రెడ్డి గెలుపు ఖాయమని హరీష్ రావు కార్యకర్తల హర్షద్వానాల మధ్య ప్రకటించే అవకాశం ఉంది. ఇక్కడ బిజెపి నుండి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కాంగ్రెస్ నుండి ప్రణవ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుండి కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక్కడి నుండి హరీష్ రావు కాంగ్రెస్ బిజెపి కూడా విమర్శనాస్త్రాలు సంధించను న్నారు. అయితే జమ్మికుంట వేదికగా హరీష్ రావు ప్రసంగంలో ఏయే అంశాలు ఉంటాయనే చర్చ స్థానికంగా జరుగుతోంది. ట్రబుల్ షూటర్ హరీష్ రావు హుజురాబాద్ గులాబీ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపనున్నారు.

## ఎస్ఐఆర్ పేరుతో...

**మొదటి పేజీ తరువాయి..** ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి విఫలమైందని విమర్శించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో దూరదృష్టతో రచించిన భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి రక్షణ కవచమని, ప్రతి భారతీయుడు రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించి పరిరక్షించాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణ కోరారు.ఎమ్మెల్యే గడ్డం వినోద్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, బెల్లంపల్లి మునిసిపల్ అధ్యక్షురాలు దావ స్వాతి రమేష్, బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు కారుకూరి రామ్ చందర్ పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలి

**- విత్తన విక్రయ కేంద్రాల తనిఖీలలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఆకు రాజ్ కుమార్**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (11) :** నాణ్యమైన విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామలలో విత్తన విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.విత్తన నిల్వలు,లైసెన్సులు,



కొనుగోలు అమ్మకాల రికార్డులు, బిల్లులు మరియు గోదాముల నిర్వహణను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ చేపడుతోందని తెలిపారు. విత్తన విక్రేతలు తప్పనిసరిగా నిబంధనల ప్రకారం రికార్డులు నిర్వహించాలన్నారు. తనిఖీల సందర్భంగా వివిధ కంపెనీల విత్తనాల నిల్వలు,ప్యాకింగ్ వివరాలు, గడువు తేదీలు , విక్రయ విధానాలను పరిశీలించారు. నకిలీ లేదా నాణ్యత లేని విత్తనాల విక్రయం, అధిక ధరలకు అమ్మకాలు ఇతర అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కొనుగోలు చేసిన వాటికి బిల్లు తీసుకొని మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐ బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

**- ఇబ్రహీంపట్నం ఎస్ బి ఐ బ్రాంచ్ మేనేజర్ భోగ కిరణ్**

**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం జూన్ (11) :** ఎస్ బి ఐ బ్యాంకు అందిస్తున్న సేవలను ఖాతాదారులు వినియోగించుకోవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎస్ బి ఐ బ్రాంచ్ మేనేజర్ భోగ కిరణ్ అన్నారు.గురువారం మేనేజర్ కిరణ్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ ప్రాంతాల్లో ఖాతాదారుల అభివృద్ధి కోసం బ్యాంకు సేవలను విస్తృతం చేస్తుందని బ్యాంకు



సేవలను రైతులు, వ్యాపారులు, సద్వినియోగం చేసుకోని వ్యవసాయం, వ్యాపారం, విద్య, గృహ నిర్మాణం, వాహనాల కోనుగోలుకు రుణ సదుపాయం, భీమా పథకాలు, ప్రభుత్వ సబ్సిడీ పథకాలు, రుణం సదుపాయం, ఇతర బ్యాంకు సేవలకోసం ఖాతాదారులు అవగాహన కల్పించారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మండల ప్రజలకు సేవలందించేందుకు బ్యాంకు ఎప్పుడు అందుబాటులో ఉంటుందని గ్రామాల ప్రజలు బ్రాంచ్ వచ్చి తాము అకౌంట్లు పొందాలన్నారు. మహిళా సంఘాలకు రుణాలు, వ్యవసాయ, వ్యాపార, ఓడి, దీర్ఘకాలికరుణాలు, బంగారం ఆభరణాలపై రుణాలు పొందాలని మరింత సమాచారం కోసం బ్రాంచ్ ను సందర్శించాలని మేనేజర్ కిరణ్ పేర్కొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో పీఆర్బీఎం కళాశాల విద్యార్థుల ప్రతిభ

**-విద్యార్థులకు తల్లిదండ్రులకు అభినందనలు తెలిపిన కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్**

**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూన్ 11 :** ఇంటర్మీడియట్ బోర్డు గురువారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో కోరుట్ల పట్టణానికి చెందిన పీఆర్బీఎం కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఎంపీసీ ప్రథమ



సంవత్సరం విభాగంలో టీ. నెహశ్రీ 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకోగా, డి. సాయి దీప్ 467/470 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. అలాగే సీహెచ్. మనజ్ఞ 465/470, రయాన్ 463/470, సాహితి 462/470, రెహాన్ 460/470 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు.బైపీసీ ప్రథమ సంవత్సరం విభాగంలో జోనా ఫలక్, సీహెచ్. రినేషా, ఆర్. తేజస్విని ఒక్కొక్కరు 437/440 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం పొందారు. అలాగే కే. నందిని 436/440 మార్కులతో మూడో స్థానం, సీహెచ్. అక్షర 435/440 మార్కులతో నాలుగో స్థానం సాధించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల కృషి,అధ్యాపకుల అంకిత భావం తల్లిదండ్రుల సహకారంతోనే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు.

# అనుమతి లేని నిర్మాణాలు చేపట్టవద్దు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 11 :** గ్రామాల్లో ఎటువంటి అనుమతి లేని నిర్మాణాలు చేపట్టవద్దని ఎంపీడీవో సాదినేని ప్రియాంక అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శిలచే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో గృహాలు గాని ప్రహరీ గోడలు గాని మరియు ఇతరత్రా వాటికి ముందుగా ఆయా యజమాను అనుమతి తీసుకుని అనుమతి వచ్చిన తర్వాతనే గృహ నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఎవరైనా అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే వాటికి నోటీసులు జారీ చేయాలని కోరారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మరియు నర్సరీలను పరిశీలించే బాధ్యత గ్రామ కార్యదర్శి అని అన్నారు. పెన్షన్దారుల అప్డేట్ పూర్తి చేయాలని రాని వారిని గుర్తించి వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. నర్సరీలో పెరుగుతున్న మొక్కలు వనమహోత్సవం అందేలా వాటిని పెంచాలని సూచించారు. గ్రామాల్లో త్రాగునీటి నీటి ఎద్దడి లేకుండా చూడాలని సూచించారు. ఇంటి పనులు 100 శాతం అయ్యేలా ప్రతి కార్యదర్శి బాధ్యత తీసుకోవాలని అలాగే కారోబార్లకు కూడా తెలిపి 100% పన్నులు వసూలు అయ్యేలా చూడాలని వారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ సౌమ్య, గ్రామ కార్యదర్శులు బచ్చల ప్రసాద్, రాము, గుమ్మడి సదయ్య, సూది రెడ్డి ప్రవళిక, సాయి శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్‌కు శంకుస్థాపన



**చురకలు ప్రతినిధి, కోరుట్ల,జూన్ 11 :** కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌కు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో రోజురోజుకు పెరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఈ ప్లాంట్ నిర్మాణం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించి, ప్రాసెసింగ్ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల పరిశుభ్రత మెరుగుపడుతుందని తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా అయిలాపూర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని, వ్యర్థాల నిర్వహణలో ఈ ప్రాజెక్టు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ రామకృష్ణ, సర్పంచ్ రామకృష్ణ, ఉప సర్పంచ్ సౌమ్య క్రాంతి, ఏఈ సుచరిత్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కోరుట్లలో మధ్యాహ్న భోజన సిబ్బందికి శిక్షణ కార్యక్రమం



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, జూన్ 11 :** కోరుట్ల పట్టణంలోని పి.ఎం. శ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్‌ల ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజన సహాయకులకు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ ప్రతి పాఠశాల పరిసరాలు, వంట పాత్రలు, త్రాగునీటి సదుపాయాలు, వంట సామగ్రి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు వేడివేడిగా, పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించాలని, ప్రభుత్వం నిర్దేశించిన రోజువారీ మెనూను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన సహాయకులు విధిగా గ్లౌజులు ధరించాలని, చేతులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆహార తయారీ నుంచి వడ్డింపు వరకు పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వి. గంగాధర్, మార్గం రాజేంద్ర ప్రసాద్, నర్సింహామూర్తి, సీఆర్‌పీలు పి. గంగాధర్, జ్యోతి తదితరులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌కు నూతన ప్రిన్సిపాల్




**చురకలు, విలేఖరి,వెల్గటూర్, జూన్ 11 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లె తెలంగాణ మోడల్ స్కూల్ నూతన ప్రిన్సిపాల్ గా కె, సందీప్ రాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపకులు ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# కోరుట్లలో ఆర్టీసీ అద్దె బస్సులు బంద్

**-అద్దె బస్సుల డ్రైవర్ల నిరసన.. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్**

**చురకలు ప్రతినిధి, కోరుట్ల, జూన్ 11:** కోరుట్ల ఆర్టీసీ డిపో పరిధిలో అద్దె బస్సుల డ్రైవర్లు గురువారం బస్సులను నిలిపివేసి నిరసన చేపట్టారు.తమ సమస్యలను పరిష్కరించాలని,విధుల నుంచి తొలగించిన డ్రైవర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అద్దె బస్సుల డ్రైవర్లు మాట్లాడుతూ ఆర్టీసీ అధికారులు తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. చిన్నచిన్న కారణాలను చూపుతూ పలువురు డ్రైవర్లను గత ఆరు నెలలుగా విధులకు దూరంగా ఉంచుతున్నారని తెలిపారు.ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న



డ్రైవర్లపైనా అనవసర ఒత్తిడి తీసుకు వస్తున్నారని పేర్కొన్నారు.ప్రయాణ సమయంలో కొందరు ప్రయాణికులు దుర్భాషలాడటం, డ్రైవర్లు, కండక్టర్లపై దాడులకు పాల్పడటం జరుగుతు న్నప్పటికీ,అనంతరం ప్రయాణికులు ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగానే ఎలాంటి విచారణ లేకుండా అధికారుల చర్యలు ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటనపై డ్రైవర్ల వాదన కూడా వినకుండా చర్యలు తీసుకోవడం అన్యాయమని అన్నారు. అదేవిధంగా, ఇతర డిపోల్లో అమల వుతున్న విధానాలను కోరుట్ల డిపోలో మాత్రం అనుమతించక పోవడం వల్ల తమకు ఇబ్బందులు ఎదురవు తున్నాయని తెలిపారు. పలు మార్లు అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లినా పరిష్కారం చూపలేదని ఆరోపించారు. తక్షణమే విధుల నుంచి తొలగించిన డ్రైవర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, అద్దె బస్సు డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ అద్దె బస్సు యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో పలువురు అద్దె బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.



# సామాజిక చైతన్యానికి 'ఇది మన హక్కు' వేదిక

**-డిజిటల్ మీడియా రంగంలో మరో మైలురాయి**
**-అట్టహాసంగా 'ఇది మన హక్కు' 2వవార్షికోత్సవ వేడుకలు**
**-డిజిటల్ మీడియా సమాజంలో కీలక పాత్ర పోషించాలి**
**-మేయర్ మహంకాళి స్వామి**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 11 :** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రజాపక్షాన నిలుస్తూ, నిరంతరం ప్రజల గొంతుకను వినిపిస్తున్న 'ఇది మన హక్కు' డిజిటల్ మీడియా ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు నగరంలో అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రామగుండం నగర మేయర్



మహంకాళి స్వామి, ఇతర ప్రముఖులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. సమాజంలో డిజిటల్ మీడియా పాత్ర ఎంతో కీలకమైనదని, కేవలం రెండేళ్ల స్వల్ప కాలంలోనే 'ఇది మన హక్కు' పత్రిక ప్రజల హృదయాల్లో బలమైన స్థానాన్ని సంపాదించుకుందని అభినందించారు. ముఖ్యంగా పత్రిక ఎడిటర్, మేనేజింగ్ డైరెక్టర్ వడ్లకొండ వెన్నెల మహేందర్ పట్టుదలను, నిరంతర శ్రమను, సామాజిక బాధ్యతాయుతమైన ఆయన కృషిని ముఖ్య అతిథులు, వక్తలు ముక్తకంఠంతో కొనియాడారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ, నిజాయితీ గల జర్నలిజానికి వెన్నెల మహేందర్ నిదర్శనంగా నిలిచారని మేయర్ ప్రశంసించారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, సమాజంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న పలువురు ప్రజాప్రతినిధులను, రాజకీయ నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించి, ప్రత్యేక జ్ఞాపికలను అందజేశారు. వేడుకల్లో భాగంగా ముఖ్య అతిథి అయిన మేయర్ మహంకాళి స్వామికి వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వచనాలు అందించి, ఘనంగా సన్మానించడం విశేష ఆకర్షణగా నిలిచింది. ఈ మహాత్కార్యక్రమంలో ప్రముఖ నాయకులు బొంతల రాజేష్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు గట్ల రమేష్, మేకల సమ్మయ్య యాదవ్, ధూళికట్ట సతీష్, మడిపెల్లి మల్లేష్ విజయ, కల్వల రంజిత్, మహమ్మద్ ఆసిఫ్ పాషా, బెంద్రం రాజి రెడ్డి, డేవిడ్ రాజ్, సిరి శెట్టి సతీష్, అభిలాష్, కటుకు ప్రవీణ్, అబ్బాస్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ముచ్చకుర్తి రమేష్ తదితరులు పాల్గొని పత్రికకు శు భాకాంక్షలు తెలిపారు. అలాగే రామగుండం ఎరువుల కర్మాగారం హెచ్‌ఆర్ మేనేజర్ ప్రతినిధి వెంకట్ రెడ్డి కూడా పాల్గొని సంస్థ తరుపున శు భాకాంక్షలు అందజేశారు. పత్రికా రంగంలో 'ఇది మన హక్కు' డిజిటల్ మీడియా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నిరుపేదల, పీడితుల పక్షాన నిలవాలని అతిథులంతా ఆకాంక్షించారు. మొత్తానికి ఈ ద్వితీయ వార్షికోత్సవ వేడుక ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖుల సమక్షంలో అట్టహాసంగా ముగిసింది.

## డబ్బా ప్రభుత్వ పాఠశాలలో బడి బాట కార్యక్రమం



**చురకలు ప్రతినిధి,కోరుట్ల,జూన్ 11 :** కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో గురువారం బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలను వివరించారు.డబ్బా ప్రభుత్వ పాఠశాలలో నర్సరీ నుంచి 8వ తరగతి వరకు ఇంగ్లిష్ మీడియంలో బోధన జరుగుతోందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వం ప్రత్యేకంగా ఉదయం టిఫిన్, రాగి జావా, మధ్యాహ్న భోజనం అందజేస్తోందని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ఉపయోగపడే 21 వస్తువులతో కూడిన స్కూల్ బ్యాగ్ కిట్లు, ఉచిత పాఠ్యపుస్తకాలు,ఉచిత యూనిఫాంలు,ఆట వస్తువులు అందిస్తున్నట్లు వివరించారు.అనుభవం కలిగిన ఉపాధ్యాయ బృందం పాఠశాలలో సేవలందిస్తోందని,తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డబ్బా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## దళిత కౌన్సిలర్లకు ఘన సన్మానం





**చురకలు ప్రతినిధి, కోరుట్ల,జూన్ 11 :** "స్వేచ్ఛ" సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం కోరుట్ల పట్టణానికి చెందిన కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ, పొట్ట సురేందర్, తెడ్డు శ్రీజ విజయ్,చిట్యాల లక్ష్మినారాయణలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ ప్రజల మన్ననలు పొంది ప్రజాప్రతినిధులుగా ఎదిగిన కౌన్సిలర్లు భవిష్యత్తులో మరింత ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు సమాజ అభివృద్ధికి, ప్రజా సేవకు వారు మరింత కృషి చేయాలని సూచించారు. అభ్యుదయ రచయిత, కవి రాస భూమయ్య మరియు ప్రజా దండోర దినపత్రిక ఎడిటర్ డాక్టర్ పేట భాస్కర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ప్రజాప్రతినిధుల కు ఇలాంటి సన్మానాలు ప్రోత్సాహాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సంఘాల నాయకులు భూపెల్లి నాగేశ్వరరావు, అల్లం మొగిలి, సామల్ల దశరథం, పలువురు ఆత్మీయులు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లా ఎంఐఎం పార్టీ బిఎల్ఏ-1గా గులాం అహ్మద్ హుస్సేన్

**-ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఎంఐఎం కార్యకర్తలు పకడ్బందీగా పాల్గొనాలి**

**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, జూన్ 11 :** భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ నిర్వహణ కోసం ఏఐఎంఐఎం పార్టీ ద్వారా ప్రతినిధిగా, జయశంకర్



భూపాలపల్లి జిల్లా బిఎల్ఎ-1గా, నియమితుడైన కరీంనగర్ ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు గురువారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఎంఐఎం పార్టీ హైకమాండ్ నుంచి వచ్చిన బిఎల్ఏ1 లెటర్ ను కలెక్టర్ రాహుల్ శర్మకు, గులాం అహ్మద్ హుస్సేన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు సంబంధించి, ఎంఐఎం పార్టీ ద్వారా ఎస్ ఐ ఆర్ బిఎల్ఎ -1గా, తనను నియమించినందుకు, తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీకి, గులాం అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు. ఇంత పెద్ద గురుతరమైన బాధ్యత తనపై ఉంచినందుకు తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీకి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు.108 నెంబర్ జయశంకర్ భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 317 బూత్ లు ఉన్నాయని, ఈ నియోజకవర్గంలో సుమారు 2లక్షల 82వేల ఓటర్లు ఉన్నారని చెప్పారు. ఇక్కడ ఎస్ఐఆర్ నిర్వహణ కోసం ఎంఐఎం పార్టీ ద్వారా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండి ఓటర్ మ్యాపింగ్ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తామన్నారు. భూపాలపల్లి జిల్లాలోని అన్ని బూతులలో బి ఎల్ ఏ 2గా ప్రతినిధులుగా, హై కమాండ్ ఆదేశాల మేరకు నియమిస్తామన్నారు.

# దుద్దిళ్ల కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**-రాజకీయ విమర్శలు హుందాగా ఉండాలి**
**-పుట్ట మధు వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు**




**చురకలు ప్రతినిధి,మంథని, జూన్ 11 :** మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఇటీవల రామగుండంలో చేసిన వ్యాఖ్యల ను తీవ్రంగా ఖండిస్తూ గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు న్యాతరి శ్యాంసుందర్, మంథని డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని సత్యం మాట్లాడుతూ దుద్దిళ్ల కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని అన్నారు. ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిపైనా కక్షపూరిత చర్యలకు పాల్పడదని,చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని స్పష్టం చేశారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబులకు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని పేర్కొన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడానికి దుద్దిళ్ల కుటుంబం సహకారం పొందిన పుట్ట మధుకర్,అదే కుటుంబంపై అవాకులు-చవాకులు పేల్చడం సరికాదన్నారు. చేతిలో భారత రాజ్యాంగాన్ని పట్టుకుని, నోటితో వ్యక్తిగత దూషణలు చేయడం తగదని విమర్శించారు.రాజకీయ నాయకులు అభివృద్ధి అంశాలపై చర్చించాలి గానీ వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదన్నారు.పుట్ట మధుకర్ తన భాషను మార్చుకోవాలని, ప్రజాస్వామ్య పద్ధతిలో విమర్శలు చేయాలని సూచించారు.మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,దుద్దిళ్ల శ్రీను బాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు.సంక్షేమ పథకాల అమలు,అభివృద్ధి కార్యక్రమాల ద్వారా నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళు తున్నారని తెలిపారు. మంథని ప్రజలు అభివృద్ధిని గమనిస్తున్నారని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా శ్రీధర్‌బాబుకే ప్రజల మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు,అభివృద్ధి అంశాలపై పోటీ పడాలని,రాజకీయ ఉనికి కోసం వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని పుట్ట మధుకర్‌కు హితవు పలికారు.ప్రజలను, అధికారుల ను భయపెట్టే వ్యాఖ్యలు చేయడం కంటే ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు.ఈ సమావేశంలో కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుక్క రవి, రామగిరి మండల అధ్యక్షుడు ఖండే పోశం, మండల ఉపాధ్యక్షుడు అర్ల నారాయణ, మంథని మార్కెట్ డైరెక్టర్ మంథని సదానందం, మండల అధికార ప్రతినిధి తోకల మల్లేష్, నగరంపల్లి సర్పంచ్ న్యాతరి లతా శ్రీనివాస్, ఎరుకల సురేష్ వార్డు సభ్యుడు సూర్యపల్లి, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యం

**-నమ్మకంతో పిల్లలను చేర్పించండి**
**-దుమాల గ్రామ సర్పంచ్ సోమారపు శరవింద్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 11 :** ప్రొపెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా ఉపాధి హామీ పని ప్రాంతంలో గ్రామ ప్రజలకు ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామ సర్పంచ్ సోమారపు శరవింద్ అధ్వర్యంలో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలందరిని చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మన గ్రామ పాఠశాలల్లో అన్ని సదుపాయాలతో పాటు అంకితభావం ,అనుభవం ,అర్హత కలిగిన ఉపాధ్యాయ బృందం ఉందని,నమ్మకంతో పిల్లలను చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిఎస్ఎస్ దుమాల , ఏంపిపిఎస్ దుమాల ఉపాధ్యాయ బృందం వార్డు సభ్యులు , తల్లిదండ్రులు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు

# పుట్ట మధుపై అర్ద రహిత విమర్శలు చేస్తే సహించేది లేదు

**-పూదరి సత్యనారాయణ పై కేసు కుట్ర పూరీతమే..!**
**-ఆరు గ్యారీంటీలు అటకెక్కించినట్లే**
**- రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మంథనిలో పుట్ట మధు విజయం తధ్యం**




**చురకలు ప్రతినిధి,మంథని, జూన్ 11 :** మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి పుట్ట మధు పై అర్ధ రహిత విమర్శలు చేస్తే సహించేది లేదని. బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఏగోళం శంకర్ గౌడ్.రచ్చపల్లి మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్. జంజర్ల శేఖర్. మాజీ ఎంపీటీసీ. పెగడ శ్రీనివాస్. మంథని లక్ష్మణ్ హెచ్చరించారు. మంథని రాజా గృహ్ వద్ద గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ముత్తారం మండలంలో ఓ వ్యక్తి ఆత్మహత్య కేసులో ఎలాంటి ప్రమేయం లేని బీఆర్ఎస్ నాయకులు పూదరి సత్యనారాయణ గౌడ్ పై కేసు అక్రమైనదాని ఇందులో నూటికి నూరు పాళ్ళు రాజకీయ కుట్ర దాగివుందని ఆరోపించారు.ఏది వాస్తవమో... ఏది అవాస్తవమో.. కండ్లున్న చూడలేని కబోదుల్లా కాంగ్రెస్ నాయకులు వ్యవహారిస్తున్నారని ఏద్దేవా చేశారు. మంథని నియోజకవర్గంలో అధికార పార్టీని ప్రశ్నిస్తే చాలు ఆ ప్రశ్నించే గొంతుకులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.అధికార పార్టీ నేతల మెప్పు కోసం పోలీసులు అత్యుత్సాహం చూపిస్తుండడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో మాయ మాటలతో గారడీ గ్యారింటీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారింటీలను అటకెక్కించినట్లే మంథని సెగ్మెంట్ లో కూడా మాయ మాటలతో ప్రజలను మభ్యపెడుతూ కాలం వెళ్ళదీస్తుందన్నారు.దాదాపు 40 ఏళ్ల పాటు మంథనిలో అధికారంలో ఉన్న తండ్రి కొడుకుల కాలంలో చేయలేనటువంటి రింగు రోడ్డును పుట్ట మధు హయాంలో పూర్తి చేయడం జరిగిందన్నారు. తాము చేయలేని రింగు రోడ్డును కూడా తామే చేసినట్లు ప్రగల్బాలు పలకడం చూసి జనాలు విస్తూపోతున్నారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా మంథని నియోజకవర్గం నుండి గెలుపొంది నలుగున్నారేండ్ల కాలంలోనే ఎంతో అభివృద్ధి చేసినారని తాము చేసిన అభివృద్ధి పై బహిరంగ చర్చకుయైన సంసిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. మంథని మట్టి బిడ్డ పుట్ట మధు అధికారంలో ఉన్న ప్రతి పక్షంలో ఉన్నా ఎప్పుడు ఈ ప్రాంత ప్రజల కష్ట సుఖాల్లో తోడుండే నాయకుడని అలాంటి నాయకుడిని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బడుగు, బలహీన వర్గాల ప్రజల పెన్నిధి పుట్ట మధును గెలిపించుకోవాలనే సంకల్పంతో ప్రజలు ఉన్నారన్నారు. ఏది ఏమైనా పుట్ట మధు విజయాన్ని ఎవ్వరు అడ్డుకోలేరని స్పష్టం చేశారు.

## ఎల్లారెడ్డిపేట విద్యుత్ ఏఈగా రాకేష్ రెడ్డి



**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డిపేట జూన్ 11 :** ఎల్లారెడ్డిపేట విద్యుత్ ఏఈ గా రాకేష్ రెడ్డి గురువారం బాద్యతలు స్వీకరించారు.ఇన్నాళ్ళు ఇక్కడ పనిచేసిన విద్యుత్ ఏఈ పృద్వీదర్‌గౌడ్ బదిలీపై చందుర్తి మండల ఏఈగా వెళ్లగా ఇల్లంతకుంట మండలంలో ఏఈగా పనిచేసిన రాకేష్ రెడ్డి ఎల్లారెడ్డిపేట మండల ఏఈగా బదిలీ పై వచ్చారు.ఈ సందర్బంగా వారికి సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి తో పాటు స్థానిక విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ రమేష్ లైన్మెన్ ప్రవీణ్ లక్ష్మీరాజ్యం సిబ్బంది శాలువాలు కప్పి స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

## పశువుల షెడ్డుకు ముగ్గు పోసిన సర్పంచ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 11 :** మంథని మండలం కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య పశువుల షెడ్డు కు గురువారం ముగ్గు పోశారు. మంథని మండలం కన్నాల గ్రామంలో పరిషవేనా సంతోష్ కుమార్ యాదవ్‌కు మంజూరైన పశువుల షెడ్డు కు గ్రామ సర్పంచి గుడిసె గట్టయ్య యాదవ్ ఈరోజు ముగ్గు పోయడం జరిగింది.జాతీయ ఉపాధి హామీ దారా లక్ష రూపాయలు మంజూరైన మంజూరయ్యాయి.ఈ సందర్భంగా గ్రామ సర్పంచి మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా పశువులు మేకలు గొర్రెలు ఉన్నవాళ్లు జాతీయ ఉపాధి ద్వారా పశువుల షెడ్డుకు అప్లై చేసుకోవచ్చని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ ఓంకార్ గ్రామ వార్డు సభ్యులు అనిల్ ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ కవాటి సందీప్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సభ్యత్వం నమోదు విజయవంతం చేయాలి



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 11:** వీణవంక మండల కేంద్రంలోనీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీ ఆర్ఎస్ నాయకులు మాడ సాధవరెడ్డి, ముసిపట్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని ఎంపీ ఆర్ గార్డెన్లో జరిగే సభ్యత్వ నమోదు కార్యక్రమానికి బూతు లెవెల్ నాయకులతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గస్థాయి సభ్యత్వ నమోదు కార్యక్రమం వీణవంక ముద్దుబిడ్డ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు తో పాటు గంగుల కమలాకర్,మాజీ ఎంపీ వినోద్ కుమార్, జీవన్ రెడ్డి సభ్యత్వ నమోదు ఇంచార్జ్ రాకేష్ హాజరవుతారనీ తెలిపారు.సర్పంచ్ జడల రమేష్,రాయిశెట్టి శ్రీనివాస్, కామిడీ శ్రీనివాస్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,మర్రి స్వామి రాజేంద్రప్రసాద్ శ్రీకాంత్ కాసర్ల సుధాకర్, వోరెం మధు, నీల శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# జర్మనీ భాష శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన పెద్దపల్లి ఎంపీ

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 11 :** మంచిర్యాల జిల్లా మందమర్రిలో టామ్ కామ్ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ సహకారంతో నిర్వహిస్తున్న జర్మనీ భాష శిక్షణ కార్యక్రమాన్ని గురువారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పరిశీలించారు. శిక్షణ పొందుతున్న యువతి యువకులతో స్వయంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ యువత విదేశీ భాషలపై పట్టు సాధించి జర్మనీతో పాటు ఇతర దేశాల్లో ఉన్నత విద్య,ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.



భాషా నైపుణ్యాలను పెంపొందించుకొని విదేశాల్లో స్థిరపడేందుకు అవసరమైన సహకారం అందించనున్నట్లు హామీ ఇచ్చారు. జర్మనీ భాషశిక్షణ కార్యక్రమాన్ని యువతకు అందుబాటు లోకి తీసుకురావడం లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రత్యేకమైన చొరవ చూపారని తెలిపారు .సింగరేణి సంస్థ సహకారంతో విజయవంతంగా అమరాయిల కీలక పాత్ర పోషించారని వంశీకృష్ణ కొనియాడారు. యువతకు అంతర్జాతీయ స్థాయి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆశయంతో మంత్రి వెంకటస్వామి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సింగరేణి సంస్థ సహకారంతో నిర్వహిస్తున్న జర్మనీ భాష శిక్షణ కార్యక్రమాన్ని వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ వెంట జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, రాష్ట్ర రైతు సమితి చైర్మన్ అవినాష్ లు ఉన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా విజయ్ కుమార్

**చురకలు ప్రతినిధి,మంథని, జూన్ 11 :** ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా మందనికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక, ఆధ్యాత్మిక సేవా తత్పరులు కొమరవెల్లి విజయ కుమార్ నియమించినట్లు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ గురువారం వెల్లడించారు.మంథని ప్రాంతంలో, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో,రాష్ట్రంలో ఆర్యవైశ్య మహాసభ బలోపేతం కోసం, మంథనిలో పలు సామాజిక,ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను కొనసాగించ



డానికి కృషి చేసిన విజయ్ కుమార్ సేవలను గుర్తించి రాష్ట్ర కార్యదర్శి అనియమించినట్లు ఆయన వెల్లడించారు.ఈ మేరకు నియామకపు పత్రాన్ని అందజేశారు.అనంతరం విజయకుమార్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణ శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్యవైశ్య మహాసభ బలోపేతం కోసం, సభ్యుల సంక్షేమం,అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా విజయ్ కుమార్ నియామకం పట్ల మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్,ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు నల్మాసు ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు ఎల్లంకి వంశీధర్,శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు రాచర్ల తిరుమల, నేతలు కేశెట్టి అశోక్ కుమార్, ఓల్లాల సత్యనారాయణ, నాగరాజు తోపాటు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శు భాకాంక్షలు తెలియజేశారు.

### సాదా బైనామా దరఖాస్తులను

# క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 11 :** సాదా బైనామా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేసి, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్సెట్టిపేట మండలాలలోని తహసిల్దార్ కార్యాలయాలను సందర్శించి సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం సంబంధిత



అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ సాదా బైనమా దరఖాస్తుల పరిష్కరణలో భాగంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి భూభారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చి రిజిస్ట్రేషన్,మ్యుటేషన్,విరాసత్ తదితర సేవల ద్వారా నిబంధనల ప్రకారం భూ సంబంధిత సేవలను వేగవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 25వ తేదీ నుంచి కార్యక్రమం నిర్వహించనున్న దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సక్రమంగా నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని, సూపర్వైజర్లు,ఎ ఈ ఆర్ ఓ లు పనుల పురోగతిని పరిశీలించాలని తెలిపారు. ఈ క్రమంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు.కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, సర్టిఫికెట్లను నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు.

# అధికారుల సేవలు అభినందనీయం : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**చురకలు ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి, జూన్ 11 :** జిల్లాలో వివిధ హోదాలలో పనిచేసి బదిలీపై జగిత్యాల జిల్లాకు వెళ్లిన జిల్లా రవాణ శాఖ అధికారి మహమ్మద్ సంధాని, క్వాలిటీ కంట్రోల్ ఈఈగా వెళ్లిన భూపాలపల్లి డివిజన్ నీటిపారుదల శాఖ ఈఈ బసవ ప్రసాద్, పరకాల ఉద్యాన అధికారిగా నియమితులైన జిల్లా ఉద్యాన అధికారి సునీల్ కుమార్ గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి మొక్కను అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహించిన కాలంలో అధికారులు అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తమ తమ



బాధ్యతల్లో ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన మంత్రి వివేక్ వెంకటస్వామి



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 11 :** మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని కిష్టంపేట గ్రామ సమీపంలో గురువారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలసి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అర్బన్ ఈకో పార్కులో మొక్కలను నాటారు. ప్రజా పాలన ప్రగతి నివేదిక లో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. అడవులు ఎక్కువగా ఉంటే విస్తారమైన వర్షాలతో పర్యావరణం సమతుల్యంగా ఉంటుందని అన్నారు.

# ర్యాపిడ్ రెస్క్యూ టీం భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వినోద్



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 11 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఫారెస్ట్ కాంప్లెక్స్ లో నిర్మించిన ర్యాపిడ్ రెస్క్యూ టీం భవనాన్ని గురువారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ లాంచనంగా ప్రారంభించారు.అనంతరం ర్యాపిడ్ రెస్క్యూ టీం వాహనాలను జెండా ఊపి ప్రారంభించి అటవీ రేంజ్ ఆవరణలో అటవీ అధికారులతో కలిసి మొక్కలను నాటారు.అటవీ సిబ్బంది ర్యాపిడ్ రెస్క్యూ టీం వాహనాలను సద్వినియోగ పరచుకొని విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ విజయ్ కుమార్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పూర్ణచందర్,డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గౌరీ శంకర్ తో పాటు బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్,సీనియర్ నాయకులు కారుకూరి రాంచందర్, చిలుముల శంకర్, దావ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి గల్లంతు

**-గురువారం సాయంత్రం ఐదున్నర గంటల వరకు గాలించిన ఆచూకీ లభించలేదు**

**-బాబాయి చెరువు తండాలో విషాదం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 11 :** వీర్నపల్లి మండలం బాబాయి చెరువు తండా గ్రామపంచాయతీకి చెందిన భూక్య ప్రశాంత్ అనే యువకుడు మరో యువకుడు గుగులోత్ సంతోష్‌తో కలిసి గురువారం మధ్యాహ్నం మూడున్నర గంటల ప్రాంతంలో వీర్నపల్లి వెంకట రాయిని చెరువులో చేపలు పట్టబోయి చెరువులో గల్లంతయ్యాడు.గల్లంతయిన ప్రశాంత్ కోసం వీర్నపల్లి ఎస్సై బాబాయి చెరువు తండాకు వీర్నపెల్లికి చెందిన యువకులు గురువారం సాయంత్రం ఐదున్నర గంటల వరకు వెంకటరాయిని చెరువులో గాలించిన ఆచూకీ లభించలేదు.భూక్య సంతోష్‌కు గత సంవత్సరమే వివాహమైంది.తల్లి గేలీబాయి బార్య ఉన్నారు.వీర్నపల్లి ఎస్ ఐ ఘటన స్థలానికి రిస్కుటీమ్‌ను గజ ఈతగాళ్లను తెప్పిస్తున్నారు.

# గర్భస్థ శిశువు లింగ నిర్ధారణను అరికట్టాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**చురకలు ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి, జూన్ 11 :** గర్భస్థ శిశువుల లింగ నిర్ధారణను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడీఓసి కార్యాలయంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో పీసీ పీఎన్‌డీటీ మరియు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టు అమలుపై వైద్య, పోలీస్, ఐఎంఏ, మాలి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన సమీక్ష సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీసీ పీఎన్‌డీటీ చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టు నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రైవేట్ మరియు ప్రభుత్వ వైద్య సంస్థలు నమోదు ప్రక్రియను పూర్తి చేసి, చట్టపరమైన మార్గదర్శకాలను పాటించాలని ఆదేశించారు. వైద్య సేవలు ప్రజలకు నాణ్యంగా, పారదర్శకంగా అందించేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టంచేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా. మధుసూదన్, ఐఎంఏ అధ్యక్షులు డా. కె.ఎస్. కిరణ్, మాలి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సదానందం, డిప్యూటీ వైద్యాధికారి డా. శ్రీదేవి, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ

# నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 11 :** ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరు నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి



ఆహార భద్రత శాఖ అధికారి వాసురాం, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఆహార భద్రత ప్రమాణాలను అందరూ పాటించాలని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను ఆహార భద్రతా శాఖ అధికారులు పరీక్షించాలని తెలిపారు. ఆహార సంబంధిత వివిధ వ్యాపార సంస్థలలో కాల పరిమితి ముగిసిన ఆహార పదార్థాలు లభించినట్లయితే పూర్తి వివరాలతో నివేదిక అందించాలని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు తమ కేంద్రంలో పిల్లలకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీ టీచర్లకు ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ నమోదు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పలువురు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలలో పాఠకులకు

# అవసరమైన సదుపాయాలు కల్పించాలి



**-పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ**

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 11 :** జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని పెద్దపల్లి ఎంపీగడ్డం వంశీకృష్ణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ లతో కలిసి సందర్శించి గ్రంథాలయ పరిధిలో చేపట్టిన మూత్రశాలల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, మెటీరియల్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. గ్రంథాలయంలో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు ఇతర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తో కలిసి స్టేషన్ రోడ్ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని తెలిపారు.

## బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు

# కార్యక్రమం విజయవంతం చేయండి



**-బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్**

**చురకలు ప్రతినిధి హుజూరాబాద్ జూన్ 11 :** నేడు (శుక్రవారం) జమ్మికుంట ఎంపీఆర్ గార్డెన్లో నిర్వహించ తలపెట్టిన బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం తో పాటు సర్ పై నిర్వహించే శిక్షణ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు తన్నీరు హరీశ్ రావు, తాటిపర్తి జీవన్ రెడ్డి, గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, హుజురాబాద్ నియోజకవర్గం సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇంచార్జ్ చిరుమళ్ల రాకేష్ పాల్గొంటారని తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయ కమిటీ సభ్యులు, బిఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు ఇరుమళ్ళ సురేందర్ రెడ్డి, గందె శ్రీనివాస్, కటుకూరి మల్లారెడ్డి, కొలిపాక శ్రీనివాస్, మెలుగు పూర్ణ చందర్, గఫార్, బండ నరేష్, పొరెడ్డి శంతన్ రెడ్డి, పుల్లూరి ప్రభాకర్ రావు, తాళ్లపెల్లి శ్రీనివాస్, మంద సతీష్, ధనవర్ల రాజు, ఆర్కే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు బాధితులకు అండగా నిలవాలి

**-రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల,జూన్ 11 :** పోలీసులు బాధితులకు అండగా నిలవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. గురువారం కమిషనరేట్ పరిధిలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించారు. కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ జరిపి బాధితుల కు నమ్మకం భరోసా కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్లో పరిసరాలను పరిశీలించి రిసెప్షన్,ఐటి విభాగం సిబ్బంది విధుల నిర్వహణపై ఆరా తీశారు. ఎస్హెచ్ గంగారం నిర్వహిస్తున్న రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు, వారి అవసరాలను తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, స్టేషన్ కు సమస్యలతో వచ్చే బాధితులు, ప్రజలకు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో కల్పించాలని సూచించారు. ప్రతి కానిస్టేబుల్ తమ పరిధిలోని గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించి ప్రజలతో మమేకమై శాంతి భద్రతల సమస్యల ను తెలుసుకోవాలని ఆదేశించారు. విధులలో ఉన్న సమయంలో తప్పనిసరిగా నాటీలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ఎలాంటి పెండింగ్ కేసులు లేకుండా రికార్డులు మెయింటైన్ చేయాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల కు పాల్పడే వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.

## పొలాలు.. చేలల్లో

## మద్యం సీసాలు వేయవద్దు...

**-జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 11 :** వ్యవసాయ పొలాలు, చేలల్లో మద్యం సేవించి ఖాళీ సీసాలను నిర్లక్ష్యంగా పడేయవద్దని జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు ప్రజలను కోరారు. పొలాల్లో, చేలల్లో పడేసిన గాజు సీసాలు పగిలి రైతులకు, వ్యవసాయ కూలీల కాళ్లకు గాయాలు అయ్యే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా పంట



పనుల సమయంలో రైతులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మద్యం సేవించిన తర్వాత ఖాళీ సీసాలను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త సేకరణ కేంద్రాలకు లేదా తగిన ప్రదేశాల్లో వేయాలని సూచించారు. పొలాలు, చేలల్లో పడేసిన సీసాలు కేవలం రైతులకు, కూలీలకే కాకుండా పశువులకు కూడా హానికరంగా మారుతున్నాయని పేర్కొన్నారు. గ్రామాల పరిశుభ్రతతో పాటు రైతుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. రైతుల శ్రమను గౌరవిస్తూ పొలాలు, చేలల్లో మద్యం సీసాలు వేయకుండా సహకరించాలని, పరిశుభ్రమైన వాతావరణ పరిరక్షణకు అందరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని దార మధు విజ్ఞప్తి చేశారు. రైతుల శ్రమను గౌరవిస్తూ పొలాలు, చేలల్లో మద్యం సీసాలు వేయకుండా సహకరించాలని ఆయన కోరారు.

## మృతుల కుటుంబాలను

## పరామర్శించిన ఎమ్మెల్యే

**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూన్ 11 :** మెట్‌పల్లి పట్టణానికి చెందిన సాజిద్-వాజిద్ లారీ ట్రాన్స్‌పోర్ట్ యజమానుల తండ్రి ఇటీవల అనారోగ్యంతో



మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట సంజయ్ పరామర్శించారు. మెట్‌పల్లి బీడీ కాలనీలోని వారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే మృతుడి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ధైర్యంగా ఉండాలని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ బంగారు కళ్ళ కిషోర్, కౌన్సిలర్ అంగడి పురుషోత్తం పాల్గొన్నారు.

# అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 11 :** ఇంటింటికి నిరంతరం త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన పనులను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అమృత్ 2.0 పథకంలో భాగంగా త్రాగునీటి సరఫరా సంబంధిత పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు తాగునీటి సరఫరా మెరుగుపరచడమే అమృత్ 2.0 పథకం ప్రధాన లక్ష్యమని, పనులలో ఎలాంటి జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్య శాఖ ఈఈ, డీఈఈ లతో మాట్లాడి పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనుల అమలులో సమన్వయం పెంచి, అవసరమైన యంత్రాంగం, సిబ్బందిని సమకూర్చి పనులను వేగవంతం చేయాలని సూచించారు. పనులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. అమృత్ 2.0 పనుల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తస్నీరు రమేష్, మున్సిపల్ అధ్యక్షురాలు దావ స్వాతి రమేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కారుకూరి రాంచందర్ తో పాటు పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# పుట్ట మధు అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**-అభివృద్ధి గురించి మాట్లాడండి.వ్యక్తిగత దూషణలు కాదు**
**-ఐ ఎన్ టి యు సి ఆర్జీ త్రీ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 11 :** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పై చేసిన అనుచిత,అవమానకర వ్యాఖ్యలను ఐ ఎన్‌టియుసి పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.ఉద్యమ సమయంలో ప్రజల మధ్య కనిపించని వ్యక్తికి ఉద్యమ పార్టీ ఒకసారి అవకాశం ఇస్తే,ఆ అవకాశాన్ని ప్రజల అభివృద్ధికి కాకుండా వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించారని అన్నారు.అందుకే మంథని ప్రజలు వరుసగా తిరస్కరిస్తూ వస్తున్నారని పేర్కొన్నారు.కులం కన్నా గుణం ముఖ్యం.బహుజన బిడ్డల పేరుతో కపట రాజకీయాలు,సానుభూతి నాటకాలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. అభివృద్ధి,అందుబాటు, ప్రజాసేవను చూసే మంథని ప్రజలు శ్రీధర్ బాబు గారిని ఐదుసార్లు గెలిపించారు అని అన్నారు.సింగరేణి బకాయిలు,ఆర్థిక సమస్యలకు కారణం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ విధానాలేనని పేర్కొన్నారు. అధికారం ఉన్నప్పుడు సింగరేణిని నిర్వీర్యం చేసి, ఇప్పుడు సింగరేణి పరిరక్షణ పేరుతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.అధికారం కోల్పోయిన తర్వాత సింగరేణి కార్యాలయాలను తగలబెట్టాలని బహిరంగ సభల్లో మాట్లాడిన వారు,నేడు సింగరేణి రక్షకులమంటూ మాట్లాడటం హాస్యాస్పదం.ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారు అని అన్నారు.రాబోయే ఎన్నికల్లో గెలిచే పరిస్థితి లేకపోవడం తోనే చౌకబారు ఆరోపణలు, రాజకీయ డ్రామాలు చేస్తున్నారని ప్రజలు గుర్తించారని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ న్యాయనిర్ణేతలని, తగిన సమయంలో ఓట్ల రూపంలో సమాధానం చెబుతారని హెచ్చరించారు. గౌరవప్రదమైన పదవులు చేపట్టిన వ్యక్తులు హుందాగా మాట్లాడాలి.వ్యక్తి గత దూషణలు,చిల్లర రాజకీయాలు, అనుచిత భాషను ఇప్పటికైనా మానుకోవాలి.మాట్లాడే మాటల్లో, ప్రవర్తనలో మార్పు తీసుకురావాలి. లేకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు అని కోట రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈకార్యకంలో ఐ ఎన్ టి యు సి సెంట్రల్ కమిటీ నాయకులు, బ్రాంచ్ కమిటీ,పిట్ సెక్రెటరీ లు, వివిధ ఏరియా,మైన్, డిపార్ట్మెంట్ కమిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారదర్శక దర్యాప్తుతో నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి

**-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**
**-వేములవాడ సబ్-డివిజన్ పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం**



**చురకలు ప్రతినిధి సిరిసిల్ల జూన్ 11 :** వేములవాడ సబ్-డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతి, నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలు, పోలీసు సిబ్బంది పనితీరు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....జిల్లాలో నమోదయ్యే ప్రతి కేసులో పారదర్శకంగా, నిష్పాక్షికంగా దర్యాప్తు నిర్వహించి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను గుర్తించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల్లో అవసరమైతే న్యాయ సలహాలు తీసుకుని దర్యాప్తును వేగవంతం చేయాలని పేర్కొన్నారు.పెండింగ్ నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలుపై ప్రతిరోజూ పర్యవేక్షణ నిర్వహించి, నిందితుల అరెస్టుల్లో నిర్లక్ష్యానికి తావివ్వవద్దని స్పష్టం చేశారు.పోలీసుల ప్రవర్తనే శాఖ ప్రతిష్టను నిర్ణయిస్తుందని, విధుల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి సీఐ , ఎస్.ఐ తమ పరిధిలో స్థానిక ఇంటెలిజెన్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ముందస్తు సమాచార సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పోలీస్ శాఖపై విశ్వాసాన్ని పెంపొందించేలా పనిచేయాలని అధికారులకు సూచించారు.ఈసమావేశంలో డిఎస్పీ లు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు , సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, మధుకర్, ఎస్.ఐ లు కిరణ్ కుమార్,రమాకాంత్, రమేష్, రామ్మోహన్, ప్రేమనందం, మోతిరాం, సిబ్బంది పాల్గొన్నారు.



# సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ సభ్యుడిగా సబ్బని రమేష్ నియామకం

**-కేంద్ర మంత్రి బండి సంజయ్ సిఫార్సుతో రమేష్‌కు పదవి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 11 :** హుజురాబాద్ పట్టణానికి చెందిన బిజెపి నేత సబ్బని రమేష్ కు కేంద్ర ప్రభుత్వ నామినేటెడ్ పదవి లభించింది. కేంద్రమంత్రి బండి సంజయ్ సిఫార్సు మేరకు రమేష్ ను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) సభ్యుడిగా నియమిస్తూ రీజినల్ ఆఫీసర్ డాక్టర్ రాహుల్ గౌలికర్ ఉత్తర్వులు చేశారు. రమేష్ బిజెపిలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నారు.ఆయనకు నామినేటెడ్ పదవి రావడం పట్ల బిజెపి నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, పార్టీకి నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, సంస్థ ప్రతిష్టను మరింత పెంపొందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, జూన్ 11 :** కోరుట్ల నియోజకవర్గంలోని మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గురువారం ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు,కల్పిస్తున్న సౌకర్యాలు, మౌలిక వసతుల అభివృద్ధి, సిబ్బంది పనితీరు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి పేద, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సదుపాయం, పారిశుధ్య నిర్వహణ,అవసరమైన వైద్య పరికరాలు ,ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో సేవల నాణ్యత పెంచి ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన చర్యలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో వైద్యాధికారులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

